49)పాడి

ప॥ ఆడువారు కడుగోపులవుట నీ వెరగవా। నేడు గొత్తలుగా భూమి నేర్పక వచ్చేరా॥

చ॥ వలచిన యాడువారు వాదులాటకు వచ్చిన। చలము సాధించువాడు జాణడా వాడు।
కలయని కాకతోడ కమ్మటి నలిగిపోగా। పిలిచి మాటాడకున్న ప్రియుడా వాడు॥

చ॥ చనవుగలుగువారు సణగులదిట్టగాను। కనలియెగ్గువట్టితే ఘనుడా వాడు।
గునిసి సవతులపై కోపాన పతి నంటేను। విని నవ్వకుండేవాడు విభుడా వాడు॥

చ॥ పాయరానియటివారు బలుములు చూపితేను। నాయాలబెట్టెడివాడు నాథుడా వాడు।
యీయెడ శ్రీవేంకటేశ యింతినిట్టె గూడితివి। చాయకు రాకుండువాడు సరసుడా వాడు॥